

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
17 వ వసంతంలోకి

మెదక్



సంగారెడ్డి



సిద్దిపేట


బుధవారం 13 డిసెంబర్ 2023


## అర్ధరాత్రి ఫోన్ చేసిన మీకు అందుబాటులో ఉంటా

- ప్రజలకు అందుబాటులో లేని నాయకుడిని నమ్మకండి..
- ప్రభుత్వం లేకున్నా చింతా ప్రభాకర్ అందుబాటులో ఉంటాడు..
- చింతా ప్రభాకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించినందుకు కృతజ్ఞతలు.

: మాజీ మంత్రి హరీష్ రావు




వివరాలు 4లో




హైద్రాబాద్, సోమాజిగూడ లోని యశోద ఆసుపత్రిలో మాజీ సీఎం కేసీఆర్ గారిని పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనరసింహ.

రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్

## అర్హులైనవారు ఓటరు జాబితాలో...
## పేరు నమోదు చేసుకోవాలి

: జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్



సంగారెడ్డి మెజార్ న్యూస్ ప్రతినిధి ; 2024 జనవరి 1 నాటికి 18 ఏళ్ళు పూర్తి చేసుకుంటున్న వారందరిని ఓటరు జాబితాలో తప్పనిసరిగా పేరు నమోదు చేసుకునేలా చూడాలని కలెక్టర్ డాక్టర్ శరత్ సంబంధిత అధికారులకు సూచించారు.ఆ మేరకు ప్రజలకు అవగాహన కల్పించేందుకు పోలింగ్ బూత్ వారీగా విస్తృత స్థాయిలో కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి ఆర్డీవోలు, తహసిల్దార్లతో కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎస్ఎస్ఆర్-2024 లో భాగంగా, వచ్చే జనవరి 01 వ తేదీ నాటికి 18 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న యువతీ, యువకులందరు ఓటర్లుగా నమోదయ్యేలా కృషి చేయాలని అధికారులకు సూచించారు. ఓటరు జాబితాలో పేర్ల నమోదు కోసం వచ్చే దరఖాస్తులను వెంటదివెంట పరిష్కరించాలన్నారు. ఫారం 6, 7, 8 పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు.జనవరి 06 వ తేదీన డ్రాఫ్ట్ పబ్లికేషన్ చేయాల్సి ఉంటుందని, ఆ తరువాత ఓటరు జాబితాకు సంబంధించి ఆక్షేపణలు, క్లెయిమ్స్ ను జనవరి 22 వ తేదీ వరకు స్వీకరించి, 2024 ఫిబ్రవరి 2 వ తేదీ వరకు పరిశీలన పూర్తి పరిష్కరించాలని సూచించారు. ఫిబ్రవరి 08 న తుది ఓటరు జాబితాను వెలువరించాల్సి ఉంటుందని తెలిపారు.ఎస్ ఎస్ ఆర్- 2024లో భాగంగా ఓటర్ల జాబితా సవరింపులో ఓటర్ నమోదు, మార్పులు, చేర్పులు తొలగింపులపై పక్కా ప్రణాళికతో చేయాలన్నారు.ఎ లాంటి తప్పిదాలకు తావివ్వరాదన్నారు. ఓటరు జాబితాను క్షుణ్ణంగా పరిశీలించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఓటరు జాబితాలో ఏవైనా లోటుపాట్లు ఉంటే సవరించుకోవాలని సూచించారు.ఈ కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ మాధురి, రెవిన్యూ డివిజనల్ అధికారులు, తహసిల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

# మహాలక్ష్మి పథకంతో...
# మహిళలు సంతోషం..!

మహాలక్ష్మి పథకంతో మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం పై మహిళల నుంచి మంచి స్పందన .

: జిల్లా కలెక్టర్ రాజర్షి షా.



మెదక్ మెజార్ న్యూస్ ప్రతినిధి ; మహాలక్ష్మి పథకం తో మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం పై స్థానిక కలెక్టర్ కార్యలయం లోనీ, కలెక్టర్ ఛాంబర్ లో కలెక్టర్ రాజర్షి షా, ఆర్టీసీ డిఎం సుధ , ఆర్టీసీ అధికారులతో మంగళ వారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ ,ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం ద్వారా మహిళలకు ఆర్థిక స్వావలంబన , మహిళలకు రక్షణ కల్పించబడుతుందని , జిల్లా వ్యాప్తంగా మహిళ లోకం నుంచి మంచి స్పందన వస్తుందన్నారు.విద్యార్థులకు , మహిళల అందరికీ ఎంతో ఉపయోగకరంగా ఉందన్నారు. మహాలక్ష్మి పథకం మహిళలకు ఎంతో ఉపయోగకరంగా ఉందని,మహాలక్ష్మి పథకం ప్రారంభం రోజు అనగా 9-12-23 రోజున మెదక్ డీపో లో 9,548 మంది మహిళ ప్రయాణికులు బస్సుల్లో ప్రయాణించారు .మరుసటి రోజు అనగా 10-12-2023 రోజునా 22,566 మంది మహిళ ప్రయాణికులు బస్సుల్లో ప్రయాణించారు.11-12-2023 నాడు 40,698 మంది మహిళ ప్రయాణికులు బస్సుల్లో ప్రయాణించారు అని తెలిపారు.నర్సాపూర్ డిపో లో 9-12-2023 రోజు 3,634 మంది, 10-12-2023 రోజున 9,604 మంది మహిళ ప్రయాణికులు,11-12-2023 రోజున 13, 721 మంది మహిళ ప్రయాణికులు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించానీ తెలిపారు. ఈ కార్యక్రమం లో మెదక్ తహసిల్దార్ శ్రీనివాస్,మెదక్ మున్సిపల్ కమిషనర్ జానకి రామ్ సాగర్ ,తదితరులు పాల్గొన్నారు.బస్ డిపో లో సౌచలయలను పరిశుభ్రం గా ఉంచాలి . జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు ,ఆరుబయట మూత్ర విసర్జన చేసే వారికి ఫైన్ వేయాలని మెదక్ మున్సిపల్ కమిషనర్ కు ఆదేశాలిచ్చారు. మరుగు దొడ్ల లో పరిశుభ్రత పాటించడం అవసరం అని తెలిపారు ,బస్ డిపో చుట్టూ వైపులా ఉన్న హొటల్ యజమానులు వారి వారి హొటల్ లోకి వచ్చే కస్టమర్ లకు వారి హోటల్స్ లోనే సౌచలయలు ఏర్పాటు చేయాలన్నారు. హోటల్ యజమానులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు.

# ఆత్మ విశ్వాసం పట్టుదలతో మంచి ఫలితాలు

## సత్ప్రవర్తన, నైతిక విలువలతో కూడిన విద్య వికసిస్తుంది : భాష్యం విద్యా సంస్థల చైర్మన్ రామక్రిష్ణ



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃభాష్యం పాఠశాల పదవ తరగతి విద్యార్థుల ప్రేరణ కార్యక్రమం మంగళవారం వనస్థలిపురంలోని ప్రల్లవి గార్డెన్స్‌లో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా భాష్యం విద్యా సంస్థల అధినేత రామకృష్ణ, సలహాదారు మైఖేల్, సి.ఇ.ఓ చైతన్యలు హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ రామక్రిష్ణ మాట్లాడుతూ విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలంటే ఆత్మ విశ్వాసం, పట్టుదల ఉండాలన్నారు. సత్రృవర్తన, నైతిక విలువలతో కూడిన విద్య వికసిస్తుందని ప్రోత్సహం అందించారు. విద్యార్థులలో ప్రేరణ కలిగిస్తు ఆనందాన్ని నింపుతూనే విద్యకున్న విలువను గొప్పతనాన్ని తెలుసుకోవాలని సూచించారు. తల్లిదండ్రుల సంతోషమే మన ఎదుగుదలకు కారణమని వివరించారు. సల హాదారు మైఖేల్ మాట్లాడుతూ ఉన్నత చదువులకు వెళ్లాలంటే 10వ తరగతి ఫలితం మొదటి మెట్టుగా ఉపయోగ పడుతుందని, అందుకే చక్కగా చదివి చక్కటి ఫలితాలు సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జోన్ 3 భాష్యం శాఖల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయ బృందం, సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్ పనులను పరిశీలించిన కార్పొరేటర్ సుజాత నాయక్



కర్మన్ ఘాట్,మేజర్‌న్యూస్ః హస్తినా వురం డివిజన్ అగ్రికల్చర్ కాలనీలో మంగళవారం కార్పొరేటర్ భానోత్ సుజాత నాయక్ పర్యటించి జరుగు తున్న బీటీ రోడ్డు పనులను పరిశీ లించారు. నాణ్యత ప్రమాణాలు పాటించి తొందర్లో పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్ను ఆదే శించడం జరిగింది.కాలనీలో కావాల్సిన అన్ని మౌలిక వసతులు సమకూర్చడం జరుగుతుందని ఈ సందర్భంగా కాలనీవాసులకు కార్పొరేటర్ గారు తెలియజేయడం జరిగింది . ప్రభుత్వ మారిన అభి వృద్ధికి కార్యక్రమాలకు ఎటువంటి ఆటంకం ఉండదని, డివిజన్ పరిధిలో అభి వృద్ధి పనులు సజావుగా జరుగుతాయ నీ ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో జిహెచ్ఎంసి అసిస్టెంట్ ఇంజనీర్ హెము నాయక్, కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు తాండ్ర మణిపాల్ రెడ్డి, చంద్రమోహన్ రెడ్డి, జితేందర్ రెడ్డి ,విజయభాస్కర్ రెడ్డి ,గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మహాలక్ష్మి పథకాన్ని స్వాగతిస్తాం

-వీధిన పడ్డ ఆటో కుటుంబాల్ని ఆదుకోవాలి

-వర్కర్స్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాయబండి పాండురంగం




కర్మన్ ఘాట్ మేజర్ న్యూస్ :కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన మహాలక్ష్మి పథకం మహిళకు బస్సులు ఉచిత ప్రయాణం స్వాగతిస్తామని, అదే పథకం ఆటో కార్మికుల పొట్ట కొట్టిందని వర్కర్స్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాయబడి పాండురంగం ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం రోజున వర్కర్స్ పార్టీ రాష్ట్ర కార్యాలయం కొత్తపేటలో మీడియా సమావేశంలోమాట్లాడుతూ మహాలక్ష్మి స్కీం మంచిదే అయినప్పటికీ ఆటో కార్మికులకు పరిస్థితులు బజార్లో పడే అవకాశం ఉందని వీరికి వెంటనే 20వేల జీవనవృఎతిని కల్పించాలని వర్కర్స్ పార్టీ డిమాండ్ చేసింది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కొన్ని లక్షల కుటుంబాలు ఆటో నడువుకుంటూ జీవనం సాగిస్తున్న తరుణంలో మహాలక్ష్మి స్కీం ద్వారా కార్మికుల పరిస్థితులు రోడ్డున పడే అవకాశం ఉన్నందున, వీరిని వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని, లేనిపక్షంలో ఆటో కార్మికుల పక్షాన ఉద్యమించాల్సి వస్తుందనిపాండురంగం తెలిపారు. నాయకులు కామేశ్వరరావు, కొప్పు యాదయ్య,ఎస్.వి రాములు తదితరులు పాల్గొన్నారు.

## న్యూ కోడ్ ఆఫ్ ఎడ్యుకేషన్ అవార్డ్ 2023లో 1వ స్థానంలో నిలిచిన కెఎల్ డీమ్డ్ టు బి యూనివర్శిటీ



హైదరాబాద్, మేజర్ న్యూస్; భారతదేశంలోని ఉన్నత విద్యా సంస్థల కోసం 'న్యూ కోడ్ ఆఫ్ ఎడ్యుకేషన్ 2023 అవార్డ్స్'లో 'డీమ్డ్ టు బి యూనివర్శిటీ' కేటగిరీలో కెఎల్ డీమ్డ్ టు బి యూనివర్శిటీ 'ఫస్ట్ ర్యాంక్' సాధించింది. అకడమిక్ ల్యాండ్స్కేప్కు విశ్వవిద్యాలయం యొక్క మహోన్నతమైన సహకారానికి గుర్తింపుగా ఈ విశిష్ట పురస్కారం అందించబడింది. మరీ ముఖ్యంగా యూనివర్సిటీ లో విద్యాభివృఎద్ధికి అందించిన తోడ్పాటు,ప్రతి ఒక్కరికి దానిని చేరువ చేసే ప్రయత్నాలు, అత్యున్నత స్థాయి డిజిటల్ అభ్యాసాలను స్వీకరించడంలో విశ్వవిద్యాలయలవు అత్యుత్తమ ప్రయత్నాలను గుర్తిస్తూ ఈ అవార్డు అందించారు. న్యూ కోడ్ ఆఫ్ ఎడ్యుకేషన్ అవార్డ్స్ 2023 యొక్క నిర్వహణ సంస్థ వీబాక్స్, విద్య మరియు సాంకేతికతలో సవాళ్లను అధిగమించడానికి వినూత్న పరిష్కారాలను స్వీకరించినందుకు విశ్వవిద్యాలయాన్ని ఎంపిక చేసింది.విద్యారంగంలోని ప్రముఖ వ్యక్తులచే అలంకరించబడిన మహోన్నత సమావేశంలో విశ్వవిద్యాలయం పేరు ప్రతిధ్వనించింది. నేషనల్ ఎడ్యుకేషనల్ టెక్నాలజీ ఫోరమ్ చైర్మన్ మరియు ఈసీ నేషనల్ అసెస్మెంట్ అండ్ అక్రిడిటేషన్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ అనిల్ సహస్రబుద్ధి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ కార్యక్రమం లో ఐఐటీ కాన్పూర్లో విజిటింగ్ ప్రొఫెసర్ , భారత ప్రభుత్వ మాజీ కార్యదర్శి, టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (ట్రాయ్) మాజీ చైర్మన్ మరియు నేషనల్ హెల్త్ అథారిటీ (ఎన్హెచ్ఏ) మాజీ సీఈఓ డాక్టర్. ఆర్.ఎస్. శర్మ, వీబాక్స్ వ్యవస్థాపకుడు సీఈఓ , శ్రీ నిర్మల్ సింగ్ గౌరవ అతిథిలుగా పాల్గొన్నారు.

## మగువల మనసుదోచుకొనేలా ఇండియన్ సిల్క్ గ్యాలరీ ఎగ్జిబిషన్



హైదరాబాద్, మేజర్ న్యూస్; ఇండియన్ సిల్క్ గ్యాలరీ ఎగ్జిబిషన్లోని వస్త్రాలు మగువల మనసు దోచుకొనేలా ఉన్నాయని, నాణ్యమైన చీరలకు చిరునామాగా ఇండియన్ సిల్క్ గ్యాలరీ అని మిస్ ఏషియా ఇంట ర్నేషనల్, నటి ర్ష్మి ఠాకుర్ పేర్కొన్నారు. సత్యసాయి నిగమాగమంలో మంగళ వారం ఇండియన్ సిల్క్ గ్యాలరీ పేరిట ఏర్పాటుచేసిన చేనేత ఎగ్జిబిషన్ ను ర్ష్మి ఠాకుర్ సందర్శించారు. ఎగ్జిబిషన్ లోని చీరలను చూసి చేనేతకళాకారుల ప్రతి భను ప్రశంశించారు. దేశంలోని ప్రముఖ నగరాలకు చెందిన చేనేత కళాకారులు వారి ఉత్పత్తులను సుమారు 70 స్టాల్స్ ఏర్పాటుచేశామని నిర్వాహకులు వినయ్ కుమార్, శ్రీనివాసరావు తెలిపారు. చెందేరి, జార్ఖాండ్. ఇక్కత్, పోచంపల్లి, నానాయత్పేట్, బెనారస్, కొలకతాకు చెందిన విభిన్నమైన అరుదైన చీరలను ఏర్పాటుచేశామన్నారు. ఈనెల 14వరకూ ఈ ఎగ్జిబిషన్ వినియోగదారులకు అందుబాటులో ఉంటుందని తెలిపారు.

## ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్



నాచారం, మేజర్‌న్యూస్ :ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్. జిహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటి సభ్యులు, నాచారం డివిజన్ కార్పొ రేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ 50 వేల మెజారిటీతో గెలుపొందిన ఎమ్మెల్యే బం డారి లక్ష్మారెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. బండారి లక్ష్మారెడ్డి ఎమ్మెల్యేగా అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేస్తున్న ఫోటోను జాపికగా అంద జేశారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయ కులు సాయిజెన్ శేఖర్, సాయికుమార్, సాయిదేవ్, సాహితీ తదితరులు పాల్గొ న్నారు.

## ఎల్ రమణతో సమావేశమైన పొనగంటి అప్పారావు



కుత్బుల్లాపూర్, మేజర్ న్యూస్: పద్మశాలి సంఘం నాయకులు పొనగంటి అప్పారావు ఎమ్మెల్సీ ఎల్ రమణ తో సమావేశమయ్యారు. పొన్నగంటి అప్పారావు స్వగృఎహం లో జరిగిన శుభకార్యానికి ఎల్ రమణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పద్మశాలీల ఐక్యంగా ఉండి రాజకీయంగా ఎదగాల్సిన అవసరం ఉందన్నారు. పద్మశాలి లందరూ ఏకమైతే గెలువు ఓటములను నిర్ణయించే నిర్ణయాత్మక శక్తి అవుతారన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, శ్రీధర్, పద్మశాలి సంఘం నాయకులు బేతి గోపాల్, మునిపల్లి జనార్ధన్, పెద్ది మల్లేశం, మాసాల అనంత రాములు, పాపాన్ని కృఎష్ణ, బండారు సుబ్రహ్మణ్యం, చిట్టిమల్లు బిక్షమయ్య, వుట్ట శివశంకర్, వంగర విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే దేవిరెడ్డికి శుభాకాంక్షల వెల్లువ

**సుధీర్‌రెడ్డిని శాలువాలతో సత్కరించిన వనస్థలిపురం తూర్పు కాలనీల జె.ఎ.సి**



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఎల్బీనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా మరోసారి గెలిచిన శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్‌రెడ్డికి నియోజకవర్గంలోని నాయకులు, కాలనీ సంక్షేమ సంఘాల నుంచి శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. ప్రతి రోజు కాలనీలవాసులు పెద్ద ఎత్తున ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయానికి తరలివచ్చి శుభాకాంక్షలు తెలుపుతు శాలువాలతో ఘనంగా సత్కరిస్తున్నారు. ఎమ్మెల్యే దేవిరెడ్డి ద్వారానే కాలనీలలో నెలకొన్న సమస్యలు పరిష్కారమవుతాయని వారు ఈ సందర్భంగా ధీమా వ్యక్తం చేశారు. ఎల్బీనగర్ నియోజకవర్గం అభివృద్ధిలో భాగంగా నియోజకవర్గంలోని జాతీయ రహదారులలో ఫ్లై ఓవర్లు, స్కైవేలు, అండర్ పాస్‌లు ఏర్పాటు చేయించి ట్రాఫిక్ రహిత ఎల్బీనగర్‌గా తీర్చి దిద్దిన దేవిరెడ్డి ద్వారా ఎల్బీనగర్ మరింత అభివృద్ధి సాధిస్తుందని ఈ సందర్భంగా వనస్థలిపురం తూర్పు కాలనీల జెఎసి ప్రతినిదులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జె.ఎ.సి అధ్యక్షులు దీపావళి శ్రావణ్‌కుమార్, జనరల్ సెక్రటరీ గుత్తా లక్ష్మణ్‌రెడ్డి, కోశాధికారి బాదం శ్రీనివాస్, శ్రీకాంత్, జలందర్‌రెడ్డి, సుదీర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కవ్వంపల్లి విజయం సాధించడంతో మొక్కుల చెల్లింపు..

## –మానసా దేవి ఆలయంలో 101 కొబ్బరికాయలు కొట్టిన ముక్కీస రత్నాకర్ రెడ్డి



బెజ్జంకి,సూర్యన్యూస్: మానకొడూర్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ విజయం సాధించాలని మండల పరిధిలోని లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన ముక్కీస రత్నాకర్ రెడ్డి(రమణారెడ్డి) గన్నేరువరం మండలం ఖాసీంపేట గ్రామంలోని మానసా దేవి ఆలయంలో ముడుపు కట్టారు. మానకొండూర్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా మానకొడూర్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ భారీ మేజారిటీతో విజయం సాధించడంతో మంగళవారం ఆలయంలో రత్నాకర్ రెడ్డి 101 కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్,మండలాధ్యక్షుడు రత్నాకర్ రెడ్డి,గుండారం సర్పంచ్ శెట్టి లావణ్య,మాజీ సర్పంచ్ రావుల నర్సయ్య తదితర నాయకులు పాల్గొనారు.

# అర్ధరాత్రి ఫోన్ చేసిన మీకు అందుబాటులో ఉంటా

- ప్రజలకు అందుబాటులో లేని నాయకుడిని నమ్మకండి..
- ప్రభుత్వం లేకున్నా చింతా ప్రభాకర్ అందుబాటులో ఉంటాడు..
- చింతా ప్రభాకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించినందుకు కృతజ్ఞతలు.

## : మాజీ మంత్రి హరీష్ రావు





సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్ : సంగారెడ్డి జిల్లా జిల్లా కేంద్రంలో గాల స్థానిక జేఆర్ ఆర్ ఫంక్షన్ హాల్ లో బీఆర్ ఎస్ పార్టీ నిర్వహించిన కృతజ్ఞత సభలో పాల్గొన్న హరీష్ రావు, చింత ప్రభాకర్, ఎర్రోళ్ల శ్రీనివాస్, పార్టీ శ్రేణులు హాజరైనారు ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూటికెట్ ఆశించిన వ్యక్తులు కూడా ఒక్కడి గెలుపు కోసం కృషి చేసిన ఘనత బీఆర్ ఎస్ నాయకులదే సంగారెడ్డి లో ఊహించని విజయాన్ని అందించారు. ఆరోగ్యం బలేకున్న ప్రచారం లో దూసుకుపోయిన చింతా ప్రభాకర్ భవిష్యత్తులో వచ్చే ఎన్నికల్లో కూడా మీకు అండగా నిలబడు తాడు నారాయణఖేడ్, అందోల్, మెదక్ లలో కూడా గెలిచి ఓడిపోయాము. ప్రభుత్వం మనది రాలేదని బాధపడకండి తిరిగి విజయం మనదే ఎవరు అధైర్య పడకండి. ఇప్పుడు వచ్చే లోకల్ బాడీ, ఎంపి ఎన్నికలలో కలిసి పనిచేసి గెలుద్దం ప్రతిపక్షాలు మనలని నీరుగార్చే పని చేసిన ఎవ్వరూ అధైర్య పడకండి 2001 నుండి 2014 వరకు ఎన్నో జయ అపజయాలను చవిచూశాము కని ఏనాడూ అధిర్యం పడలేదు తెలంగాణ కోసం ఎన్నో బలిదానాలు చుసం ఎన్నో త్యాగాలను చేసిన పార్టీ, కెసిఆర్ చచ్చుడో, తెలంగాణ వచ్చుడో అని రాష్టం సాధించిన పార్టీ బిఆరెస్ అధికారంలో వున్నప్పుడు పొంగిపోలేదు ఇప్పుడు కుణిపోము అధికార పక్షమైన ప్రతిపక్షం అయిన మనా పార్టీ ప్రజల పక్షమే గత 60 సంవత్సరాలుగా ఎవరు చేయని అభివృద్ధిని చేసిన పార్టీ మనది ధాన్యం ఉత్పత్తిలో ,ఆసుపత్రిలో, విద్య, వైద్యం, ఇలాంటి ఎన్నో వాటిలో రాష్టానికి దేశంలోనే ముందు వచ్చాము ప్రజలు ఈ సారి కాంగ్రెస్ వాళ్లకు అవకాశం ఇచ్చారు వాళ్ళు మనకన్నా బాగా చేయాలని కోరుకుందాం కేవలం 2 శాతం ఓట్లతో మనం ఓడిపోయాను ఇప్పుడు ప్రజల గొంతుక ల మారి ప్రతిపక్ష హోదా లో కొనసాగిద్దాం ఇప్పటికీ కూడా ఎవరు బాధపడకండి మీరు ఈ సమయంలో ఫోన్ చేసిన ఒక గంటలో మి వద్ద వుంటాను సంగారెడ్డి యువత కూడా బాగా స్ఫూర్తి నింపారు వారికి ప్రత్యేక అభినందనలు త్యాగాల పునాదుల మీద నిర్మించిన పార్టీ మనా బీఆర్ ఎస్ కాంగ్రెస్ ప్రభుత్వము మనకన్నా బాగా అభివృద్ధి చేయాలని కోరుకుందాం. వాళ్ళిచ్చిన హామీల అమలులో విఫలం అయితే ప్రజా గొంతుక అవుదామని తెలిపారు. మన నైతిక స్థైర్యాన్ని దెబ్బతీసేందుకు కొందరు ప్రయత్నిస్తుంటారని, మనం ధైర్యం కోల్పోకుండా, ఏమైనా లోపాలు ఉంటే సమీక్షించుకుందామని కార్యకర్తలకు సూచించారు. మనకు పోరాటాలు కొత్త కాదని, భవిష్యత్ మనదే అని భరోసా కల్పించారు. సంగారెడ్డి కార్యకర్తల గురించి ఎంత చెప్పినా తక్కువే అని, బరి గీసి చింతా ప్రభాకర్ను గెలిపించుకున్నారని కొనియాడారు. ప్రతీ కార్యకర్త తానే అభ్యర్థిననుకుని పని చేశారని, ఉమ్మడి మెదక్ జిల్లాలో మంచి ఫలితాలు సాధించడం జరిగిందని, కార్యకర్తలకే సంగారెడ్డి విజయం అంకితమన్నారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి, జెడ్పీ చైర్ పర్సన్ మంజుశ్రీ, మాజీ ఎమ్మెల్సీలు సుధాకర్ రెడ్డి, దేవీప్రసాద్, ఎర్రోళ్ల శ్రీనివాస్, మామిళ్ల రాజేందర్, కాసాల బుచ్చిరెడ్డి, వివిధ మండలాల ఎంపీపీలు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, సర్పంచులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములు ఎవరైనా కబ్జాలకు పాల్పడితే కఠిన చర్యలు



జిన్నారం మేజర్ న్యూస్:ప్రభుత్వ భూములు ఎవరైనా కబ్జాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని జిన్నారం రెవెన్యూ ఇన్స్పెక్టర్ జయప్రకాష్ నారాయణ అన్నారు. జిన్నారం తహసిల్దార్ రవికుమార్ ఆదేశాల మేరకు మంగళవారం కాజిపల్లి గ్రామం లోని 180, 181 సర్వేనెంబర్ లోని ప్రభుత్వ స్థలాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ స్థలంలో కబ్జాకు పాల్పడితే ఎంతటి వారినైనా చూస్తూ ఊరుకోమని చట్టపరంగా వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్ వీరభద్రం పాల్గొన్నారు.

# మహిళలకు అండగా ఉంటాం

## : మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీకి చెందిన మా అంబి మహిళా సేవా సమితి ఆధ్వర్యంలో మహిళలకు అన్ని వేళలా సహాయ సహకారాలను అందించేందుకు హెల్ప్ కార్డును అందించడం జరుగుతుందనీ బీ.ఆర్.ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి అన్నారు. ఈ మేరకు మంగళవారం బొల్లారంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కౌన్సిలర్ చంద్రారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. హెల్ప్ కార్డులో డయల్ 100 నంబర్ తో పాటు మా అంబి మహిళా సేవా సమితి అధ్యక్షురాలి నంబర్లు కూడా జత చేయడం జరిగిందన్నారు. ఏదైనా సమయంలో పోలీస్ స్టేషన్ నెంబర్ (100) బిజీగా ఉన్న వెంటనే మహిళా సేవా సమితి సభ్యులకు ఫోన్ చేసి సమాచారం అందించవచ్చు అన్నారు. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా మహిళలకు భరోసా కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన తెలిపారు. సంఘం అభివృద్ధికి అన్ని విధాల అండగా ఉంటామని తెలిపారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు, పోలీస్ అధికారులను, మున్సిపల్ నాయకులను మహిళ సేవా సమితి సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ అధికారులు, కౌన్సిలర్ గోపాలమ్మ, స్థానిక నాయకులు వి.యాది రెడ్డి , ఆనంద్ కృష్ణారెడ్డి, రాజ్ గోపాల్ , దిననాథ్ , ప్రత్యూష–ప్రవీణ్ రెడ్డి, దీనా నాథ్, రవితేజ , సతీష్ , దిగంబర్ , ఆజామ్, మా అంబి మహిళా సేవా సమితి సభ్యులు దుర్గావతి దేవి, పరంశీల , గీతదేవి , ఆశ , సుమిత్ర , శివమని , మహిళలు, స్థానికులు పాల్గొన్నారు.

# మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన సిపి శ్వేత



సిద్దిపేట ప్రతినిది, మేజర్ న్యూస్ : రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను మంగళవారం రోజున కలెక్టర్ కార్యాలయనీ ఆవరణలో పోలీస్ కమిషనర్ శ్వేత మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.

# కనువిప్పు కార్యక్రమం చేపట్టిన పోలీసులు



అక్బరుపేట, భూనీపల్లి/ సిద్దిపేట ప్రతినిది, మేజర్ న్యూస్ : అక్బర్ పేట భూంపల్లి మండలంలోని వీరారెడ్డిపల్లి గ్రామంలో సోమవారం రాత్రి సిద్దిపేట కమిషనరేట్ కళాబృందం వారిచే స్థానిక ఎస్ఐ భువనేశ్వర్ రావు తమ సిబ్బందితో కలిసి కనువిప్పు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మూఢ నమ్మకాలు , రోడ్డు ప్రమాదాలు,హెల్మెట్ ఉపయోగం ఆన్లైన్ మోసాలు,బాల్య వివాహాలు,విద్య యొక్క ప్రాముఖ్యత,దొంగతనాల నివారణలో ప్రజల యొక్క పాత్ర,ఇతర వ్యక్తుల అపరిచిత వ్యక్తుల ద్వారా మోసపోవడం వంటి వాటిపైన ప్రజలను చైతన్యవంతం చేసే కళాబృందం వారిచే ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఎంపీటీసీ బాల మల్లేశం గౌడ్,ఉప సర్పంచ్ పంజ రాజు,పోలీస్ సిబ్బంది సాయి కృష్ణ,మహేష్,నర్సింలు, గ్రామ వార్డ్ మెంబర్లు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# మెదక్ జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులుగా విష్ణువర్ధన్ రెడ్డి

చేగుంట: మేజర్ న్యూస్ :-మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షులుగా చేగుంటకు చెందిన దొంతి రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి ని నియమించారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవా అధ్యక్షులు మిద్దెల జితేందర్ మంగళవారం నియామక ఉత్తర్వులను విష్ణువర్ధన్ రెడ్డికి అందజేశారు. చేగుంట మండల కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకునిగా ఉన్న విష్ణువర్ధన్ రెడ్డి పార్టీ అభివృద్ధికి చేసిన కృషిని గుర్తించి బాధ్యతలు అప్పగించినట్లు తెలిసింది. ప్రతి శాసనసభ, స్థానిక ఎన్నికలలో అభ్యర్థుల గెలుపు కోసం చేసిన శ్రమను, చేగుంట మండలంలో పార్టీ పటిష్టతకు చేసిన శ్రమను గుర్తించి బాధ్యతలను అప్పగించినట్లు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా నియమించబడ్డ విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు. తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్ జిల్లా సేవాదళ్ అధ్యక్షులుగా నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. తనను జిల్లా సేవాదళ్ అధ్యక్షులుగా నియమించడానికి దోహదపడిన దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర నాయకులు మైనంపల్లి హనుమంతరావు, మెదక్



ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావ్, రాష్ట్ర వైద్య ,ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ లకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాస్థాయిలో తనకు అప్పగించిన బాధ్యతలను తూచా తప్పకుండా పూర్తి చేస్తానని, పార్టీ అభివృద్ధికి, కార్యకర్తల సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు.

# ప్రజలతో మమేకమై పని చేయాలి : మంత్రి పొన్నం ప్రభాకర్

సిద్దిపేట ప్రతినిది, మేజర్ న్యూస్ : ప్రభుత్వం మారిందని , ప్రజల్లో మార్పు వచ్చిందని , ప్రజలతో మమేకమై అధికారులు పనిచేయాలని రాష్ట్ర రవాణా ,బి సి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మంత్రిగా బాధ్యతలు చేపట్టాక ప్రభుత్వ అధికారులతో మంగళవారం రోజున జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో తొలిసారి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, అడిషనల్ కలెక్టర్ గరిమా అగర్వాల్, శ్రీనివాస్ రెడ్డి, కమిషనర్ ఆఫ్ పోలీస్ శ్వేత, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ సరోజ, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన మంత్రి పొన్నం ప్రభాకర్

సిద్దిపేట ప్రతినిది, మేజర్ న్యూస్ : ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులను రాష్ట్ర రవాణా , బి సి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మంగళవారం రోజున జిల్లా పరిధిలోని హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి, రోగులను పరామర్శించారు. అనంతరం ఆయన ఆసుపత్రి ఆవరణలో మొక్కలు నాటి, రోగులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆసుపత్రి అందిస్తున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలోని వార్డులను కలియదిరిగారు. రోగులకు అందిస్తున్న సేవలు, ఇతర



సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. మందులు, ఆహారం అందుబాటులోనే ఉన్నాయా? అని ఆరా తీశారు. అన్నీ సక్రమంగా అందుతున్నాయని రోగులు సంతృప్తి వ్యక్తం చేశారు. దవాఖానాలో రోగులకు అందిస్తున్న సేవలపై మంత్రి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.






# పాదయాత్రగా శబరిమల చేరుకున్న అయ్యప్ప భక్తులు



సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్ : సంగారెడ్డి నుంచి శబరిమల శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం వరకు సాహితీ రామ గురుస్వామి ఆధ్వర్యంలో 1280 కిలోమీటర్ల పాదయాత్రను సోమవారం పూర్తి చేసుకున్నారు. నవంబర్ ఒకటవ తేదీన బయలుదేరిన 21 మంది అయ్యప్ప దీక్షదారులు సోమవారం రోజు పాదయాత్రగా వెళ్లి శబరిమల చేరుకొని అయ్యప్ప స్వామి దర్శనం చేసుకున్నారు. పాదయాత్రగా వెళ్లిన వారిలో గురుస్వాములు వెంకన్న, విశ్వనాథరావు, విజయ భాస్కర్, బాబ్ల్యా, వెంకట్, రేవంత్ ఉన్నారు.

# అయ్యప్ప మహా పడిపూజకు ఆహ్వానించిన జిన్నారం మాజీ జెడ్పిటిసి కొలన్ బాల్ రెడ్డి



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపల్ అయ్యప్ప స్వాములతో కోలన్ బాల్ రెడ్డి మంగళవారం నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ఆమె నివాసంలో అయ్యప్ప స్వామి లతో మర్యాదపూర్వకంగా కలిసి బొల్లారం లో నేడు సాయిబాబా మందిరంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజకు ఆహ్వాన పత్రిక ను సునీత లక్ష్మారెడ్డి కి అందజేశారు. ఈ సందర్భంగా నర్సాపూర్ లో ఘన విజయం సాధించడం పై సంతోషం వ్యక్తం చేస్తూ సునీత లక్ష్మారెడ్డి ని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

# ఈనెల 15వ తెదిన బేతెస్ద పరిశుద్ధాత్మ మినిస్ట్రీస్ ప్రార్థన మందిరంలో ముందస్తు గ్రాండ్ సెమి క్రిస్టమస్ సంబరాలు

రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ ఈనెల 15వ తేదీన బేతెస్ద పరిశుద్ధాత్మ మినిస్ట్రీస్ ప్రార్థన మందిరంలో ముందస్తు గ్రాండ్ క్రిస్మస్ సంబరాలలో ప్రతి ఒక్కరూ పాల్గొని దైవ ఆశీస్సులు పొందాలని రెవరెండ్ డాక్టర్ ప్రశాంత్ బెంజిమెన్ తెలిపారు న్యాల్కల్ మండలంలోని రేజింతల్ శివారులో గల క్రీస్తు పురం పులి లోంక బేతెస్ద ప్రార్థన మందిరంలో నిర్వహించు ముందస్తు గ్రాండ్ క్రిస్మస్ సంబరాలలో ప్రతి ఒక్కరూ ఆహ్వానితులే రండి వినండి దీవెనలు పొందండి యొక్క క్రిస్టమస్ సంబరాలకు ముఖ్య అతిథిగా వర్తమాన బోధికులు రెవరెండ్ డాక్టర్ సంజయ్ ఏ పాల్ మరియు జీనాపాల్ హాజరు కానున్నారని రెవరెండ్ డాక్టర్ ప్రశాంత్ బెంజిమెన్ తెలిపారు శుక్రవారం సాయంత్రం ఐదు గంటలకు నిర్వహించడం జరుగుతుంది ఈ సంబరాలలో 180. కేజీల కేక్ కటింగ్ మరియు సాంగ్స్ చిన్నారుల డాన్స్ వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది



# ఎమ్మెల్యే గాంధీ హ్యాట్రిక్ విజయంతో బీఆర్ఎస్ కార్యకర్త శ్రీనివాస్ సైకిల్ యాత్ర

## జెండా ఊపి సైకిల్ యాత్రను ప్రారంభించిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్





శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ హ్యాట్రిక్ విజయం సాధించిన సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త వి.శ్రీనివాస్ తారనగర్ తుల్జాభవాని అమ్మవారి ఆలయం నుండి యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామి ఆలయం వరకు సైకిల్ యాత్రను చేపట్టారు.ఈ సందర్భంగా మంగళవారం సైకిల్ యాత్రను కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తుల్జా భవాని అమ్మవారి ఆలయం వద్ద జెండా ఊపి ప్రారంభించారు.అంతకముందు శ్రీశ్రీశ్రీ తుల్జభవాని అమ్మవారి ఆలయంలో కార్పొరేటర్ సమక్షంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, కటిక రాంచందర్, శ్రీనివాస్ రాజ్ ముదిరాజ్, వార్డ్ మెంబర్ కవిత గోపాల కృష్ణ, పాండు ముదిరాజ్, డా. రవి కుమార్, గోపాల్ యాదవ్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, సుభాష్ రాథోడ్, నూకల సంపత్, నారాయణ, బుచ్చయ్య, మురళి, పవన్, భీమని శ్రీను, మహేష్, సాయి నందన్, జమ్మయ్య, శ్యామ్, శ్రీనివాస్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అసైన్డ్ భూములకు పట్టా భూములతో సమాన హక్కులు కల్పించాలి

**పి.ఓ.టి. చట్టాన్ని రద్దుచేసి అసైన్డ్ భూముల పై సర్వ హక్కులు తమకే కల్పించాలి**

**- తెలంగాణ అసైన్డ్ ల్యాండ్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్**



సోమాజిగూడ/మేజర్ న్యూస్ : అసైన్డ్ భూములకు పట్టా భూములతో సమానమైన హక్కులను కల్పించాలని తెలంగాణ అసైన్ ల్యాండ్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అసోసియేషన్ అధ్యక్షులు ఎర్రోళ్ల శివయ్య, ప్రధాన కార్యదర్శి బింగి రాములు, రైతు సంఘం నాయకులు సారంపల్లి మల్లారెడ్డి తదితరులు మాట్లాడారు.. స్వాతంత్రం సిద్ధించిన తర్వాత అప్పటి ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ఓ సి లకు చెందిన దాదాపు 16 లక్షల కుటుంబాలకు 24 లక్షల అసైన్డ్ భూములను ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఇట్టి అసైన్డ్ భూములకు భద్రత కల్పిస్తామంటూ 1977 సంవత్సరంలో పి. ఓ టి చట్టం ద్వారా అసైన్డ్ భూములను అమ్మ రాదు, కొనరాదు, లీజు కు ఇవ్వరాదు, పేరు మార్పిడి చేయరాదు, ఎలాంటి కట్టడాలు, నిర్మాణాలు చేయరాదు అనే నిబంధనలు పెట్టడం జరిగింది అని అన్నారు.తద్వారా అసైన్డ్ భూముల పట్టా పొందిన ఓనర్స్ అసైన్డ్ భూమి మీద హక్కులు కోల్పోవడం జరిగిందని తెలిపారు. ఇట్టి చట్టాన్ని రద్దు చేయవలసిందిగా అనేక సంవత్సరాలుగా మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ఎన్ని వినతి పత్రాలు అందజేసిన లాభం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం తమ బాధను అర్థం చేసుకొని 1977 పి . ఓ టి చట్టాన్ని రద్దుచేసి అసైన్డ్ భూములపై తమకు సర్వ హక్కులు కల్పించాలని కోరారు. అలాగే గత ప్రభుత్వాలు ల్యాండ్ పుల్లింగ్ పేరుతో లాకున్న తమ భూములను తిరిగి ఇప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షులు రుద్రం శంకర్, ప్రధాన కార్యదర్శి సుదర్శన్ పటేల్ అడ్వైజర్ సుదర్శన్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

# 370 ఆర్టికల్ రద్దుతో కాశ్మీర్‌కు సంపూర్ణ స్వేచ్ఛ

**సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తూ హర్షం వ్యక్తం చేసిన వి .హెచ్.పి.**

**మితిమీరిన మతోన్మాదుల దాష్టికాపై సత్యశోధన చేసి, బాధితుల గాయాలకు స్వాంతన చేకూర్చాలి..**

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : ఆర్టికల్ 370 ను రద్దు చేస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సరైనదేనని సుప్రీంకోర్టు తీర్పునివ్వడంపై విశ్వహిందూ పరిషత్ సంతోషం వ్యక్తం చేసింది. 370 అధికరణంతో కాశ్మీర్ ప్రాంతం దశాబ్దాల పాటు బందీ అయిందని, ఆర్టికల్ రద్దుతో అక్కడి ప్రజలు స్వేచ్ఛ వాయులు పీల్చుకుంటారని పేర్కొంది. ఈ మేరకు మంగళవారం విశ్వహిందూ పరిషత్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ సురేందర్ రెడ్డి గారు, రాష్ట్ర కార్యదర్శి శ్రీ పండరీనాథ్ గారు ఓ పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఆర్టికల్ 1 ప్రకారమే కాకుండా.. ఆర్టికల్ 370 బట్టి చూసినా జమ్మూ భారత్ లో కాశ్మీర్ అంతర్భాగమే. అలాంటప్పుడు దానికి ప్రత్యేక సార్వభౌమాధికారం అంటూ ఏమీ ఉండబోదు. హక్కుల విషయంలోనూ మిగతా రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలతో అది సమానమే. అంతే తప్ప జమ్మూ కాశ్మీర్ కు ప్రత్యేకత ఏమీ ఉండబోదు. అంటూ సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ డివై చంద్ర చూడ్ గారు పేర్కొనడం హర్షనీయమని వివరించారు. ఈ తీర్పు చారిత్రాత్మకమైనదని.. ఐక్య భారత్ ను నిర్మించుకునే విషయంలో మన లక్ష్యానికి మద్దతుగా నిలుస్తుందని వారు పేర్కొన్నారు. తీర్పుతో ప్రతి భారతీయుడు గర్వపడతాడని, జమ్మూ కాశ్మీర్, లద్దాక్ ప్రాంత ప్రజలు స్వాతంత్ర సంబరాలు చేసుకోవడం తధ్యమన్నారు. అభివృద్ధి, సుపరిపాలన, సాధికారత తో ఆ ప్రాంతం ముందుకు సాగాలని వారు ఆకాంక్షించారు. అదేవిధంగా జస్టిస్ సంజయ్ కిషన్ కౌల్ తీర్పు ప్రకారం.. కాశ్మీర్ లో జరిగిన మానవ హక్కుల హననంపై నిష్పక్షగా దర్యాప్తు చేయాల్సిందేనని వి హెచ్ పి నేతలు అన్నారు. అందుకు స్వతంత్ర కమిషన్ ను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. 1980లో వేర్పాటువాదులు సృష్టించిన భయానక అల్లకల్లోలంతో అక్కడి కాశ్మీర్ పండితులు ప్రాణాలు చేత పట్టుకొని పారిపోయిన సంఘటనల ఆధారంగా నేరస్తులను గుర్తించి శిక్షించాలనీ విశ్వహిందూ పరిషత్ పెద్దలు డిమాండ్ చేశారు. మతి లేని మతోన్మాదుల బాధలు భరించలేక కాశ్మీర్ పండితులు ఇల్లు, వాకిలి విడిచి మూకుమ్మడిగా వలస వెళ్లిన విషయం భారత ప్రజలు ఇంకా మరిచిపోలేదన్నారు. కాశ్మీర్ లో జరిగిన ఘోరమైన మానవ హక్కుల ఉల్లంఘన పై సత్యశోధన జరగాల్సిందేనన్నారు. నాటి గాయాలకు, బాధితులకు స్వాంతన చేకూరాల్సిందేనని వి హెచ్ పి నేతలు అన్నారు. అయితే జమ్మూ కాశ్మీర్ భారతదేశంలో అంతర్భాగమైనప్పటికీ..1957 నవంబర్ 17 నుంచి అక్కడ సొంత రాజ్యాంగం అమలు అవుతూ వస్తుంది. దీన్ని నిరసిస్తూ 2019 ఆగస్టు 5న ఆర్టికల్ 370 ని నరేంద్ర మోడీ ప్రభుత్వం రద్దు చేసి కాశ్మీరుకు స్వతంత్రాన్ని ప్రకటించడం గొప్ప విషయం అన్నారు.

# 23న శ్రీ శ్యామ గాయత్రి మ్యూజిక్ అకాడమీ 10వ వార్షికోత్సవం

ముషీరాబాద్ మేజర్ న్యూస్: శ్రీ శ్శ్యామ గాయత్రి మ్యూజిక్ అకాడమీ దశమ వార్షకోత్సవ వేడుకలు ఈ నెల 23న త్యాగరాయ గానసభ లో నిర్వహిస్తున్నారు.గాయత్రి నారాయణన్ కు సుస్వర మంజరి బిరుదును ప్రదానం చేస్తున్నారు.శేష బట్టార్ ఆరోహ శరణ్య చే కూ చి పూ డి నృత్య ప్రదర్శన ఉంటుంది.అకశ్దాడమీ విద్యార్థులచే సినీ సంగీత విభావరి ఉంటుంది.ఈమేరకు అకాడమీ డైరెక్టర్ చిల్లా శివ పార్వతి కార్య దర్శి చే పూరీ లక్ష్మీ ఓ ప్రకటనలో తెలిపారు.ఓలేటి పార్వతీశం చిల్ల రాజ శేఖర్ రెడ్డి గుద్దిటబండి వెంకర రెడ్డి జీవీఆర్ కల్చశ్వరల్ ఫౌండేషన్..అతిధులుగా హాజరవుతున్నారు

# ప్రసూతి హాస్పిటల్‌లో అల్పాహారం పంపిణీ



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : మృగశిర అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకుని కోఠి ప్రసూతి ఆసుపత్రిలో బజరంగ్ సేన ఆధ్వర్యంలో అల్పాహారం పంపిణీ చేశారు. బజరంగ్ సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.ఆర్ లక్ష్మణరావు మంగళవారం తన సహచరులతో కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఒక్కరం బాధ్యతగా మనకు అందుబాటులో ఉన్న సేవలను సమాజానికి చేయాలని పిలువునిచ్చారు. ఇటువంటి సేవలు దేశ సేవతో సమానంగా భావించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సూర్య శుక్ల, ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి ,నగర అధ్యక్షులు మనోజ్ ,యువజన ప్రధాన కార్యదర్శి నరేష్ ,తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర మంత్రి డి. శ్రీధర్‌బాబుకు టిఎన్‌జిఓ రాష్ట్ర, జిల్లా నేతల శుభాకాంక్షలు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః టి.ఎన్.జి.ఓ. కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్వర్ ఆధ్వర్యంలో మంగళవారం ఉపాధ్యక్షులు కస్తూరి వెంకటేష్, సత్యనారాయణగౌడ్,కోశాధికారి రామినేని శ్రీనివాస్,హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డా. సయ్యద్ మాజీదుల్లా హుస్సేనీ (ముజీబ్)ల ప్రతినిధి బృందంవారుకల్సి ప్రత్యేకంగా నూతనంగా రాష్ట్ర మంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన దుద్దిళ్ళ శ్రీధర్‌బాబునుకల్సి పుష్పగుచ్ఛం అందజేసి శుభకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న రోజుల్లో టి.ఎన్.జి.ఓ. యూనియన్ నూతన రాష్ట్ర ప్రభుత్వానికి అన్ని విధాలుగా సహకరిస్తుందని వారు తెలిపారు.



కాప్రా, మేజర్‌న్యూస్ : వాసవి మిత్రమండలి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆధ్వర్యంలో ఈసిఐల రోడ్ లో అమావాస్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఉప్పల్ శాసనసభ్యులు శ్రీ బండారి లక్ష్మారెడ్డి హాజరయ్యారు. అనంతరం కుషాయిగూడ కు చెందిన పేద వృద్ధురాలు మాలే వరమ్మ గారికి ఈనెల పించిని 1000 రూపాయలు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పెద్ది నాగరాజు గుప్తా ప్రధాన కార్యదర్శి రెబెల్లి శ్రీనివాస్ గుప్త కోశాధికారి రామిని తిరుమలేశ్ గుప్త కార్యనిర్వాహక కార్యదర్శి గంపా కృష్ణ గుప్తా ఉపాధ్యక్షులు తాటి శ్రీనివాస్ గుప్త ఏచురి నాగేశ్వర్ గుప్త కార్యదర్శులు బాచిల్లి నవీన్ గుప్త చందా సంతోష్ గుప్త అమర కృష్ణ గుప్త బల్లి శ్రీధర్ గుప్త కార్యవర్గ సభ్యులు ఎనిశెట్టి రమేష్ గుప్త మిర్యాల అరుణ్ గుప్త రాయికంటి వేణు గుప్త ఉప్పల ఆంజనేయులు గుప్త సభ్యులు భగవాన్ గుప్త పెద్ది శ్రీనివాస్ గుప్త పెద్ది నవీన్ గుప్త ఉట్కూరి రమేష్ గుప్త కూర శ్రీనివాస్ గుప్త తలాపల్లి అశోక్ గుప్త నీలా కిషోర్ గుప్త మిర్యాల లక్ష్మీనారాయణ గుప్త చంద్రగిరి తరకేశ్వర్ గుప్త బచ్చు నగేష్ గుప్త దాచా ప్రసాద్ గుప్త తదితరులు పాల్గొన్నారు

# ప్రతిష్ఠాత్మకంగా శ్రీ భద్రకాళీ సమేత

- శ్రీ వీరభద్ర స్వామి వారి వీధి పళ్ళెం మహోత్సవం
- ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని లోక కళ్యాణం కోసం
- భాగ్యనగరం లోనే తొలి సారిగా శ్రీ భద్ర కాళీ సమేత శ్రీ వీరభద్ర స్వామి వీధి పళ్ళెం మహోత్సవం
- కనీ వినీ ఎరుగని రీతిలో శ్రీ భద్రకాళీ సమేత శ్రీ వీరభద్ర స్వామి ఆరాధ్య జనసేవా వాహిని ట్రస్టు చైర్మన్ తాడికొండ విజయ కుమార్ ప్రకటన



హైదరాబాద్, మేజర్ న్యూస్: ప్రతిష్టాత్మకంగా శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి వారి వీధి పళ్ళెం మహోత్సవం నిర్వహించబడునని నిర్వాహకులు తెలిపారు. వివరాలను ప్రకటించడం కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన జరిగిన పాత్రికేయ సమావేశంలో వివరించారు. ముందుగా బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖశర్మ సాహిత్యంలో నేమాని పార్థ సారథి స్వరపరచిన శ్రీ వీర భద్రాయ నమః శివాయ శ్రీ వీర భద్రాయ నమః శివాయ హస్సరభ శరభ...అంటూ సాగే పాటను ఆన్ లైన్ ద్వారా ఆవిష్కరించారు...ఈ సందర్భంగా సామవేదము షణ్ముఖశర్మ మాట్లాడుతూ లోక కల్యాణం కోసం తాడికొండ విజయ కుమార్ గారి నేతృాఎత్వంలో మన భాగ్యనగరలో ఇంత పెద్ద ఎత్తున నిర్వహించడం ఎంతో ముదావహం. అంతా శుభం శివం అని అన్నారు.అనంతరం తాడికొండ విజయ కుమార్ మాట్లాడుతూ, సికింద్రాబాద్ జింఖానా గ్రౌండ్స్ లో ఈనెల గురువారం 14వ తేదీ నుండి ఆదివారం 17వ తేదీ వరకు నాల్గు రోజుల పాటు శ్రీ భద్రకాళీ సమేత శ్రీ వీరభద్ర స్వామివార్ల కళ్యాణ మహోత్సవం తో పాటు వీధి పళ్ళెం అత్యంత శోభాయమానంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. లోక కళ్యాణార్థం యావత్ ప్రజానీకం సుఖ సంతోషాలతో ఉండాలని ,ఏవిధమైన ఈతి బాధలు కలుగకుండా , భయ భ్రాంతులు,కరువు కాటకాలు,అనారోగ్య సమస్యలు అకాల మరణాలు సంభవించకుండా ప్రకృాఎతి వైపరీత్యాలు, ఉగ్రవాదుల విధ్వంస దాడులు, యుద్దాలు,అంతర్గత కలహాలు రాజకీయ సంక్షోభం వంటి ఏవిధమైన ఆపదలు రాకుండా అందరూ భద్రంగా, సుఖ సంతోషాలతో ఉండాలనే సత్ సంకల్పం తో ఈ మహత్తర కార్యక్రమాన్ని శివుడి ఆజ్ఞ గా భావించి నిర్వహిస్తున్నామన్నారు. వంశ పారంపర్యంగా అనేక కుటుంబాలకు వీరభద్రుడు కులదైవం. పరమ శివుడు తన భార్య సతీదేవి ఆత్మాహుతి కి కారకుడైన దక్షుడ్ని సంహరించడానికి తన జటాజూటం నుండి వీరభద్రుడ్ని సృాఎష్టించాడని ఆ వీర భద్రుడికి తోడుగా శ్రీ భద్రకాళీ అవతరించి దుష్టశిక్షణ చేశారని శైవ పురాణం చెబుతోందని అన్నారు. ఆయన్ను పరమ శివుని అవతారంగా కొలవడం ఆచారమని, శ్రీ భద్రకాళీ సమేత శ్రీ వీరభద్ర స్వామివార్ల ను పూజించడం ద్వారా ఇష్ట కామ్యాలు నెరవేరి , భయ రహితులై, దుఃఖ నివారణ జరిగి ప్రతి ఒక్కరూ శాంతి సౌభాగ్యాలతో ఉంటారని నమ్మకం అని అన్నారు. ప్రస్తుతం రాబోయే కాలం ప్రజలందరికీ అనేకానేక విపత్తులు సంభవించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. అందుకే రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలే కాకుండా యావత్తు భూమండలం లో ఉన్న అన్ని జీవరాశులు భద్రంగా సుభిక్షంగా ఉండాలంటే ఈ ఉత్సవాలు నిర్వహించి తీరాలని శివుడు ఆజ్ఞాగా మేము భావిస్తూ భారీ ఎత్తున గతంలో ఎన్నడూ కనీ వినీ ఎరుగని రీతిలో నాల్గు రోజుల పాటు శ్రీ భద్రకాళీ సమేత శ్రీ వీరభద్ర స్వామివార్ల కళ్యాణ మహోత్సవం తో పాటు వీర భద్రుడికి అత్యంత ఇష్టమైన సేవలో వీధి పళ్ళెం ఉత్సవం ప్రధానమైంది. అది డిసెంబర్ 17 న రాత్ర జింఖానా గ్రౌండ్స్ నుండి వేలాది మంది ఆరాధ్యులు వీర భద్రుడు, ఇతర గణాల అలంకరణ తో కత్తులు, దాలు డప్పులు, కాగడాల ఇత్యాది వస్తువులతో పెద్ద ఎత్తున అశ్శరభ శరభ శరభ అంటూ నినాదాలు చేస్తూ ఊరేగింపుగా వెళ్ళడం జరుగుతుందన్నారు. ప్రతి రోజు ఒక విశేష మహా సంకల్పం ఉదయం మరియు సాయంత్రం పండితులచే లోక కల్యాణార్థం చెయ్యబడుతుందన్నారు. దీని తర్వాత, సామూహిక హోమాలు, పారాయణాలు, ప్రవచనాలు, రెండు రాష్ట్రాల శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానాలచే కల్యాణాలు, సాంస్కృాఎతిక కార్యక్రమాలు, సంగీత విభవారి, సాంఘిక సేవా కార్యక్రమాలు, మరెన్నో ఆకర్షణలు, అలంకరణలతో జింఖానా గ్రౌండ్స్ సిద్ధమవుతోంది అన్నారు ఈ నాల్గు రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాల్లో పాల్గొనేందుకు వచ్చే భక్తులందరికీ అన్న ప్రసాదాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఉచిత వైద్య శిబిరాలు, రక్త దానం శిబిరాలు కూడా కార్యక్రమ ప్రాంగణంలో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. మన భాగ్యనగరం తొలిసారిగా ఇంత భారీ స్థాయిలో జరిగే శ్రీ భద్రకాళీ సమేత శ్రీ వీరభద్ర స్వామి కళ్యాణ వీధి పళ్ళెం మహోత్సవం లో ప్రతి ఒక్కరూ తప్పక పాల్గొని తిలకింకి, అన్న ప్రసాదాలు స్వీకరించి తరించమని మా విన్నపం అని అన్నారు. తాడికొండ విజయ కుమార్ తో పాటు , ట్రస్టు సభ్యులు సుధాకర్ గుప్తా, ఇవటూరి కైలాష్, తాడికొండ శశి భూషణ, విడియాల శశిధర్, యమునా పాఠక్, దుర్గాప్రసాద్ గారు,తాడికొండ శివకుమార్ బెల్ సన్ తాజ్ హోటల్ అధినేత సంజీవరావు, తదితర కార్య నిర్వాహక సభ్యులు పాల్గొని ప్రసంగించారు. ఇతర వివరాలకు సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్స్ : 9848051387 / 9177401212 సంప్రదించాలని కోరారు.



**నాల్గు రోజుల పాటు జరిగే కార్యక్రమాలు :** 14న శ్రీ శైల దేవస్థానం వారి చే శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి కళ్యాణం 15. మురముళ్ళ దేవస్థానం వారి చే శ్రీ భద్ర కాళీ సమేత శ్రీ వీరభద్ర స్వామి వారి కళ్యాణం 16. శ్రీ బొంతపల్లి దేవస్థానం వారి వారి చే కళ్యాణం 17. కురవి దేవస్థానం వారి చే కళ్యాణం సామవేదం షణ్ముఖశర్మ, బంగారయ్య శర్మ గారి చే ప్రవచనాలు. తనికెళ్ళ భరణి గారి చే ఆటకథరా శివ గానం. ప్రముఖ హరికథా భాగవతార్ శ్రీ సింహాచల శాస్త్రి చే హరికథా. ప్రముఖ సినీ సంగీత దర్శకుడు గాయకుడు పార్థ సారధి గారి ఆధ్వర్యంలో లో ఎస్.పి శైలజ, ఎస్.పి.చరణ్ బృాఎందం చే సంగీత కార్యక్రమం. చివరి రోజు 17న రాత్ర జింఖానా గ్రౌండ్స్ నుండి మారెడుపల్లి సర్వేశ్వరాలయం వరకు వీధి పళ్ళెం మహోత్సవం ఊరేగింపు నిర్వహిస్తారు.

## మహిళలకు ఆర్టీసి బస్సుకు మహిళలనుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి విశేష ఆదరణ

### ఉస్మాన్ బిన్ ఆల్ హాజ్రీ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్‌రెడ్డి అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో,రాష్ట్ర ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన రెండు రోజుల్లోనే మహిళలకు ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణం,రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకంకింద 10లక్షల మేరకు ఉచిత వైద్యం పథకాలకు శ్రీకారంచుట్టడంతో, రాష్ట్ర మహిళలనులంచి,ప్రజలనుంచి విశేష ఆదరణ లభిస్తుందని కాంగ్రెస్ పార్టీ కార్వాన్ నియోజకవర్గం ఏమ్మెల్యే అభ్యర్థి ఉస్మాన్ బిన్ ఆల్ హాజ్రీ చెప్పారు. మంగళవారం సాయంత్రం కార్వాన్ అమ్లాపూర్‌లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఉస్మాన్ బిన్ ఆల్ హాజ్రీ మాట్లాడుతూ బి.ఆర్.ఎస్.ప్రభుత్వం చేయలేని పనులను కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేసి చూపిస్తుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్‌రెడ్డి ఎన్నికల ప్రచారంలో రాష్ట్ర ప్రజలను ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాల్లో అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే అమలుచేసి తమ సత్తాను చాటిచెప్పారని ఆయన చెప్పారు. బి.ఆర్.ఎస్. పార్టీ తొమ్మదిన్నర ఏళ్ళ పాలనలో చేయలేని పనిని తమ పార్టీ సి.ఎం. రేవంత్‌రెడ్డి అమలుచేసి చూపాడని ఆయన పేర్కొన్నారు. రేవంత్‌రెడ్డి మాటల మనిషి కాదని, ఇచ్చిన మాటకు పూర్తిగా కట్టుబడి ఉన్న వ్యక్తిఅని,కాంగ్రెస్ పార్టీకూడ ఆయనలోనున్న కృషి,పట్టుదల,పార్టీపట్ల ఉన్న విధేయతలనుచూసే రేవంత్‌రెడ్డిని రాష్ట్ర ముఖ్యమంత్రిగా పూర్తిగా తగిన అర్హుడని ఆయనను సి.ఎల్.పి.నేతగా ఏంపిక చేసిందన్నారు. బి.ఆర్.ఎస్.పాలనలో చోటుచేసుకున్న అవినీతి,లంచగొండి తనం,భూకబ్జాలు ,విభిన్న స్కామ్‌లను బట్ట బయలుచేసి,ప్రభుత్వ ఖజానాకు తూట్లు పొడిచివారిమీద కఠిన చర్యలు తీసుకుంటారని,అందుకు రాష్ట్ర ప్రజలుసైతం సి.ఎం. రేవంత్‌రెడ్డికి సంపూర్ణ మద్ధతును ప్రకటిస్తున్నారని ఆయన గుర్తు చేశారు.



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః కార్వాన్ ఏమ్మెల్యేగా మూడోసారి ఘన విజయం సాధించి హ్యాట్రిక్ రికార్డును సాధించిన కౌసర్‌మోహియుద్దీన్‌ను పలు బస్తీ ప్రతినిధులు, పలువురు మజ్లీస్‌పార్టీ సీనియర్ నేతలు ఆల్ సలీమ్,మహ్మద్ ఫారూఖ్‌లుకల్సి పుష్పగుచ్ఛం అందజేసి ప్రత్యేకంగా శుభకాంక్షలు తెలిపారు.

## మల్లు రవికి మహాత్మా గాంధీ స్ఫూర్తి పురస్కారం

ముషీరాబాద్/రవీంద్ర భారతి:ఆర్ ఆర్ ఫౌండేషన్ /సీల్ వెల్ కాంశ్వాప్పొరేషన్/ శృాఎతి లయ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో లోరవేంద్ర భాఘ్వారతి లో నేడు సినీ సశ్వాగీత విభావరి నిర్వహిస్తున్నారు.పూర్వ ఎం పీ మల్లు రవి కి మహాత్మా గాంధీ స్ఫూర్తి పురస్కారాన్ని అందిశ్వావ్వనున్నారు.కల్చరల్ మినిస్టర్ జూపల్లి కృాఎష్ణారావు ముఖ్య అతిథిగా హాజరవుతున్నారు.మధ్యాహ్నం 1గంటల నుండి రాత్ర 10 శ్వాగంటల వరకు ఈ వేడుక ఉంటుందని నిర్వాహకురాలు గాయని ఆమని ఓ పత్రికా ప్రకటనలో తెలిపారు.

## వృద్ధుల సంరక్షణ (కేర్ ఫర్ ఎల్డర్లీ) ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ఆస్టర్ డియం హెల్త్ కేర్

జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్; ఆస్టర్ డియం హెల్త్ కేర్ వారు తమ 37 వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకొని దేశ వ్యాప్తంగా వృాఎద్ధుల సంరక్షణ (కేర్ ఫర్ ఎల్డర్లీ) కు ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించింది. తమ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సిఎస్ఆర్ ) విభాగమైన ఆస్టర్ వాలంటీర్స్ ద్వారా ఈ కార్యక్రమాన్ని నిర్వహించనుంది. ఈ కార్యక్రమంలో భాగంగా దేశ వ్యాప్తంగా ఉన్న ఆస్టర్ డియం హెల్త్ కేర్ హాస్పిటల్స్ (హైదరాబాదులో ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్) ల ద్వారా మొత్తంగా 10 వృాఎద్ధ శరణాలయాలను దత్తతకు తీసుకోనున్నారు. తద్వారా దేశ వ్యాప్తంగా 1000 మంది వృాఎద్ధుల ఆరోగ్య సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోనున్నారు. ఈ నిర్ణయానికి అనుగుణంగా త్వరలోనే దేశ వ్యాప్తంగా ఉన్న ఆస్టర్ డియం హెల్త్ కేర్ కు చెందిన హాస్పిటల్స్ ఈ వృాఎద్ధాశ్రమాలను గుర్తించి అమలు చేయనున్నాయి.ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆస్టర్ డియం హెల్త్ కేర్ గ్రూపు వ్యవస్థాపక ఛైర్మన్ డా. ఆజాద్ మూపెన్ మాట్లాడుతూ 1987 లో మొట్ట మొదటి క్లినిక్ ప్రారంభించిన నాటి నుండి నేటి వరకూ ఆస్టర్ హెల్త్ కేర్ గ్రూపు సమాజానికి తిరిగి ఇవ్వాలని పెట్టుకొన్న నియమానికి అనుగుణంగా పని చేస్తుందని చెప్పారు. ఆస్టర్ డియం హెల్త్ కేర్ గ్రూపునకు చెందిన విభాగం ఆస్టర్ వాలంటీర్స్ ద్వారా ఎన్నో సామాజిక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని ఆయన వివరించారు. వృాఎద్ధుల సంక్షేమ కార్యక్రమంతో పాటూ భారతదేశం, బంగ్లాదేశ్, టాంజానీయ, సిరియా, మొరాకో దేశాలలో నేటి నుండి 7 అత్యాధునిక మొబైల్ క్లినిక్ లను కూడా ప్రారంభిస్తున్నామని ఆయన వెల్లడించారు. త్వరలోనే భారత దేశంలోని తమ నెట్ వర్క్ హాస్పిటల్స్ ద్వారా వృాఎద్ధాశ్రమాలను ఎంపిక చేయడం జరుగుతుందని కనీసం 1000 మంది వృాఎద్ధులకు ఈ సంవత్సరం నుండే ఆరోగ్య సంరక్షణ అమలు చేయాలనేది తమ లక్ష్యమని చెప్పారు.ఆస్టర్ డియం హెల్త్ కేర్ వారు ఏటా సరికొత్త సేవా కార్యక్రమాలను ప్రవేశ పెట్టి అమలు చేస్తూనే ఉన్నారు. సంస్థ విబాగం ఆస్టర్ వాలంటీర్స్ ద్వారా గత సంవత్సరం 2000 కు పైగా మొక్కలను దేశ వ్యాప్తంగా నాటడడం జరిగింది. రానున్న సంవత్సరంలో కనీసం 3500 మొక్కలను నాటాలని లక్ష్యంగా పెట్టుకోవడం జరిగింది. అంతే గాకుండా పర్యావరణ పరిరక్షణ కోసం ఆస్టర్ డియం హెల్త్ కేర్ వారు తమ హాస్పిటల్స్ లో



సౌర విద్యుత్తు వినియోగం పెంచాలని నిర్ణయించారు. ఇందుకనుగుణంగా ఇప్పటికే కేరళలోని కాసర్ గోడ్ మరియు మహారాష్ట్ర లోని కొల్హాపూర్ లలో సౌర విద్యుత్తు ఉత్పత్తి కేంద్రాలను కూడా నెలకొల్పడం జరిగింది. ఇలాంటి కార్యక్రమాల ద్వారా నాణ్యమైన వైద్య సేవలు అందించడంతో పాటూ ఆస్టర్ డియం హెల్త్ కేర్ దేశ హితం మరియు దేశ ప్రజల హితం కోసం నిరంతరాయం పని చేస్తూనే ఉంది.

## గీతంలో నేడు విద్యా నాయకత్వ సమ్మేళనం

పటాన్ చెరు మేజర్ న్యూస్ ; గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్లో డిసెంబర్ 13, 2023న (బుధవారం) 'భారతీయ విద్యా నాయకత్వ సమ్మేళనం'ను నిర్వహించనున్నారు. ఈ ఒకరోజు సమావేశంలో దేశ నలుమూలల నుంచి సీబీఎస్ఈ పాఠశాలలు, జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లు దాదాపు 200 మంది పాల్గొననున్నారు. ఉన్నత విద్యలో లిబరల్ ఆర్ట్స్, స్టెమ్ (సైన్సు, టెక్నాలజీ, ఇంజనీరింగ్, మ్యాథమెటిక్స్)ని ఏకీకృతం చేసే చర్చలలో పాల్గొనడానికి, వినూత్న విధానాలను రూపొందించడానికి ఈ సమావేశం ఒక వేదికగా ఉపయోగపడనుంది. పరస్పరం సహకరించుకోవడానికి, ఆలోచనలను సులభతరం చేయడానికి, మెరుగైన విద్యా పద్ధతుల అభివృద్ధిని ప్రోత్సహించడానికి గాను దీనిని సంకల్పించారు. ఉన్నత విద్యా రంగంలో పరిశోధన, ఆవిష్కరణలను ప్రోత్సహించడం, నూతన ఆవిష్కరణలకు ఉదార విద్య, స్టెమ్ కోర్సులు ఎలా దోహదపడతాయి అనే అంశంపై ప్రముఖులు చర్చించనున్నారు. విద్యా సంస్థల ఉన్నతాధికారులకు విలువైన అంతరదృష్టులను అందించడానికి, ఉత్తను అభ్యాసాలను పంచుకోనడానికి, భారతదేశంలో విద్యా భవిష్యత్తును రూపొందించడంలో కొనసాగుతున్న కృషికి తనువంతు సహకారం అందించడానికి ఈ సదస్సు ఉపకరించనున్నది. విద్యా నాణ్యత, ప్రభావాన్ని సింపొందించే సమిష్టి కృషికి ఈ సమావేశం దోహదపడగలదని నిర్వాహకులు ఆశాభావం నెలిబుచ్చారు. ఆసక్తి గల వివిధ సీబీఎస్ఈ పాఠశాలలు, జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లు ఈ కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా ఆహ్వానిస్తున్నారు. ఇతర వివరాల కోసం డాక్టర్ కె. శివకుమార్ 9542 42 4256/66ను సంప్రదించాలన్నారు.

## సీఈఐఆర్ ఫోర్టల్తో దొరికిన ఫోన్ అందజేత



మునిపల్లి మేజర్ న్యూస్: మండలంలోని బుసారెడ్డిపల్లి గ్రామానికి చెందిన మంజుల తన ఫోన్ (రూ. 27, 999వేల విలువ చేసే వీవో వి25) ను గత ఇటీవల పోగొట్టుకున్నాడు. అయితే ఆన్లైన్ ద్వారా మీసేవలో దరఖాస్తు చేసుకున్నది. దీంతో సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటి రిజిస్టర్ (సిఈఐఆర్) ద్వారా పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ను మంగళవారం నాడు బాధితురాలికి స్థానిక ఎస్ఐ సురేష్ అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఎక్కడైతే ఫోన్లు దొంగలించినా.. ఫోన్లు పోగొట్టుకున్న వారు తమ దృష్టికి తీసుకు వస్తే సిఈఐఆర్ ద్వారా మొబైల్ను కనుక్కోవడం జరుగుతుందన్నారు. అలాగే ఫోన్లు పోయాయని, ఎవరు అధైర్య పడొద్దని సిఈఐఆర్తో కనుకునేందుకు అవకాశం ఉందన్నారు. అనంతరం పోన్ దొరికేందుకు కృషి చేసిన ఎస్ఐ సురేష్కి, పోలీస్ సిబ్బంది హనీఫ్కు బాధితురాలి మంజుల ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



## దామోదర్ రాజనర్సింహ ఎమ్మెల్యేగా గెలుపొందిన సందర్భంగా ఖాజా బందే నవాజ్ షరీఫ్ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు ఏ ప్రభాకర్



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ అందోల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దామోదర్ రాజనర్సింహ భారీ మెజార్టీతో గెలుపొందిన సందర్భంగా మంగళవారం నాడు కర్ణాటక రాష్ట్రంలోని గుల్బర్గా ఖాజా బందే నవాజ్ షరీఫ్ దర్గాను సందర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు ఈయొక్క కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎ ప్రభాకర్, మైనార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ రఫీ, సింగీతం గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మూసా పటేల్ , హనీఫ్, సద్దాం హుస్సేన్, షఫీ, జమీర్, నగేష్ తదితరులు పాల్గొని దర్శించుకున్నారు.

# అక్రమ గ్యాస్ రిఫిల్లింగ్ కేంద్రంపై టాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడులు.

### 72 సిలిండర్స్ స్వాధీనం



. సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్ : జిల్లా ఎస్పీ శ్రీ చెన్నూరి రూపేష్ ఐ.పి.యస్ ఆదేశాల మేరకు జిల్లాలో జరుగుతున్న వివిధ రకాల అసాంఘిక, చట్టవ్యతిరేక కార్యకలాపాలను అరికట్టేందుకు గాను, ఏర్పాటు చేసిన స్పెషల్ టాస్క్‌ఫోర్స్ టీమ్స్ జిల్లా వ్యాప్తంగా విస్తృత స్థాయిలో దాడులు నిర్వహిస్తూ, ఐ.డి.ఎ. బొల్లారం పోలీసు స్టేషన్ పరిధిలో గల మదీనగూడ గోడౌన్, శాంతి కాలనీలో కంచర్ల సత్యనారాయణ రెడ్డి ఃసత్తి రెడ్డి తండ్రి నర్సారెడ్డి, వయస్సు 42 సంవత్సరాలు, వృత్తి: గ్యాస్ రీఫిల్లింగ్ వ్యాపారం, అనే వ్యక్తి ముగ్గురు పని వాళ్ళను (1) చందా పాశ్వాన్ తండ్రి రాజేంద్రపాశ్వాన్, (2) సూర్యకుమార్ తండ్రి హీరాలాల్ గుప్తా, ఇద్దరు బీహార్ రాష్ట్రానికి చెందిన వారు, (3) అజయ్ః అజయ్ రెడ్డి తండ్రి శ్రీనివాస్ రెడ్డి, వృత్తి: ఆటో డ్రైవర్ లను నియమించుకొని, ప్రజలు గృహావసరాలకు వినియోగించే డోమెస్టిక్ గ్యాస్ ను అక్రమంగా కొనుగోలు చేసి, తన గోడౌన్ నందు రహస్యంగా కమర్షియల్ గ్యాస్ సిలిండర్ లకు రిఫిల్లింగ్ చేసి అధిక ధరకు విక్రయించడం జరుగుతుందని నమ్మదగిన సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించి, కమర్షియల్ హెచ్.పి భారత్ గ్యాస్ సిలిండర్స్ ఖాళీవి- 18, కమర్షియల్ భారత్ గ్యాస్ సిలిండర్స్ ఖాళీవి- 08, డోమెస్టిక్ హెచ్.పి గ్యాస్ సిలిండర్స్ ఫుల్ -36, వేయింగ్ మిషన్ -01, కొత్త రీఫిలింగ్ పైప్స్ -50, డెలివరి రిసీప్ట్స్, స్వాధీనపరుచుకొని, నిందితులతో సహ స్వాధీనపరుచుకున్న సొత్తును తదుపరి విచారణ నిమిత్తం ఐ.డి.ఎ. బొల్లారం పోలీసు స్టేషన్ కు తరలించనైనది.

## ఈ కేవైసీకి ఎలాంటి కాలపరిమితి లేదు

### –జిల్లా అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు (రెవెన్యూ)

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి : జిల్లా గ్యాస్ వినియోగ దారులకు ఈ కేవైసీ కి ఎలాంటి కాలపరిమితి లేదాని, ఈ కేవైసీ అనేది సర్వసాధారణ పక్రియ , ఈ పక్రియ ఎ ఇతర ప్రభుత్వ కార్యక్రమంనకు సంబంధం లేదని,ప్రభుత్వం ఎ కార్యక్రమం మొదలు పెట్టదలుచుకున్న ఆయ వినియోగ దారులకు , ఆధార్ తో లింక్ ఉంటే సరిపోతుందని,జిల్లా లో గ్యాస్ వినియోగ దారులకు 98 శాతం ఆధార్ లింక్ ఉందన్నారు. ఇట్టి విషయం లో పుకార్ల వలన గందరగోళంనకు గురి కవొద్దని ,ఎలాంటి పుకర్లు నమ్మవద్దని మంగళ వారం అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు ( రెవెన్యూ) ఒక ప్రకటనలో తెలిపారు.



## ప్రధాన రహదారిపై పారుతున్న మురిగి నీరు.. పట్టించుకోని బల్దియా వ్యవస్థ

సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్ : సంగారెడ్డి పట్టణంలోని బైపాస్ రహదారిపై మంగళవారం మ్యాన్ హోల్ లీకేజీతో రోడ్డుపై మురుగునీరు పారుతుంది. ఉదయం నుంచి సాయంత్రం వరకు రోడ్డుపై మరుగునీరు పారుతున్న మున్సిపల్ అధికారులు పట్టించుకోవడంలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. దుర్వాసన భరించలేక తీవ్ర ఇబ్బంది పడుతున్నామని చెప్పారు. అధికారుల స్పందించి మ్యానువల్ శుభ్రం చేయించాలని కోరారు.



## ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి అయ్యప్ప స్వామి మహా పడిపూజకు ఆహ్వానించిన జిన్నారం మాజీ జెడ్పిటిసి కొలన్ బాల్ రెడ్డి

జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపల్ లో అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొనాలని జిన్నారం మాజీ జెడ్పిటిసి సభ్యుడు కోలన్ బాల్ రెడ్డి మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బొల్లారం అయ్యప్ప స్వాములతో కలిసి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి ఆహ్వానించారు.

